క్లుప్తంగా

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పాన్‌గల్‌: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌ గోవర్ధన్‌సాగర్‌ అన్నారు. గురువారం మండలంలోని చిక్కేపల్లి, జమ్మాపూర్‌ గ్రామాల్లో సింగిల్‌ విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో సీఈఓ భాస్కర్‌గౌడు, విండో డైరెక్టర్‌ ఉస్మాన్‌, మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్‌, భాస్కర్‌యాదవ్‌, రైతులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళి



వనపర్తిటౌన్‌: పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్‌ కళాశాల ఆవరణలో మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్‌ రాజారామ్‌ప్రకాశ్‌, గిరిరాజాచారి, నాయకంటి నరసింహశర్మ, బండలయ్య, గంధం గట్టయ్య, తగవుల వెంకటస్వామి, వెంకటేష్‌ ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యం



గోపాల్‌పేట: రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీసీ పొలిటికల్‌ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాచాల యుగంధర్‌గౌడ్‌ అన్నారు. గురువారం ఆయన మండలంలోని బుద్దారం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరగడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో పాండురంగ యాదవ్‌, దేవరశివ, గోటూరి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేబర్‌ కోడ్‌ల రద్దు కోసం ఉద్యమిస్తాం



పాన్‌గల్‌: మే డే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌ కోడ్‌ల రద్దు కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జబ్బార్‌ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మట్లాడుతూ పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం కార్మికుల చట్టాలను రద్దు చేసి లేబర్‌ కోడ్‌ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాల్యానాయక్‌, రాము, వెంకటయ్య, భీమయ్య, జంబులయ్య, కృష్ణయ్య, భాస్కర్‌, భగత్‌, మాధవి, శారద, అలివేలు, యాదమ్మ, రాజయ్యగౌడ్‌, కార్మికులు పాల్గొన్నారు.

కారు, బైక్‌ ఢీకొని వ్యక్తికి గాయాలు

వనపర్తి రూరల్‌: కారు, బైకు ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయిన ఘటన గురువారం మండలంలోని రాజపేటలో చోటు చేసుకుంది. వనపర్తి రూరల్‌ ఎస్‌ఐ బాలయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాజపేటకు చెందిన గిరిధర్‌ బైక్‌పై గ్రామంలో నుంచి ప్రధాన రోడ్డుపైకి ఎక్కుతుండగా వనపర్తి నుంచి వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న గిరిధర్‌కు తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్స్‌లో వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మహబూబ్‌నగర్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్‌ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మేనమామ మంద వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ బాలయ్య తెలిపారు.



మెడికల్‌ కళాశాల వద్ద జెండా ఎగరవేస్తున్న ప్రిన్సిపాల్‌ కిరణ్మయి



జిల్లాకేంద్రంలో సీఐటీయూ నాయకులు



కొత్తకోట మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో..

పోరాటాలతోనే కార్మికులకు న్యాయం

సాక్షి, నెట్‌వర్క్‌: కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ సంఘటితంగా పోరాటాలు చేస్తూ, హక్కులను సాధించుకునే దిశగా అడుగులు వేయాలని మాస్‌లైన్‌ కేంద్ర కమిటీ సభ్యుడు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లావ్యాప్తంగా 139వ మే డే ఉత్సవాలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేశారు. ఆయా గ్రామాల్లో ఎర్రజెండాలతో కార్మికులు, కర్షకులు డప్పులతో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

➡ కొత్తకోటలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్‌ ఆధ్వర్యంలో, ద్విచక్ర వాహన అసోసియేషన్‌ ఆధ్వర్యంలో మెకానిక్‌లు, ఆటో మొబైల్స్‌ కార్మికులు, మండల కేంద్రంలోని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్‌ యూనియన్‌ ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఆవరణలో మే డే ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌, పొగాకు విశ్వేశ్వర్‌, చెన్నకేశవరెడ్డి, రావుల జితేందర్‌రెడ్డి, భీమన్న, శ్రీనివాసులు, కరీం బుజ్జన్న, నాగరాజు, యాదయ్య, లక్ష్మి పంతులు, వెంకటేష్‌, బాలయ్య, అశోక్‌ తదితరులు పాల్గొన్నారు.

➡ పాన్‌గల్‌ మండల కేంద్రంతో పాటు తెల్లరాళ్లపల్లితండా, రేమద్దులలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో, కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి, వెంగళాయిపల్లి గ్రామాల్లో సీపీఐ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో బాల్యానాయక్‌, శ్రీరామ్‌, రాము, కృష్ణయ్య, చిట్టెమ్మ, కళావతమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

➡ వనపర్తి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో సీపీఎం, సీపీఐ, సీఐటీయూ, హమాలీ సంఘం, పారిశుద్ధ్య కార్మికులు ఎర్ర జెండాలను ఎగురవేసి ఉత్సవాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెడికల్‌ కళాశాల వద్ద ప్రిన్సిపాల్‌ కిరణ్మయి, సీఐటీయూ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు ఆయా జెండాలను ఎదురవేశారు. కార్యక్రమంలో పుట్ట ఆంజనేయులు, ఎండీ జబ్బార్‌, పరమేశ్వరాచారి, ఐద్వా జిల్లా నాయకులు ఉమ, సాయిలీల, కవిత, శ్రీహరి, గోపాలకృష్ణ, రమేష్‌, బాలపీరు, రవి తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో ర్యాలీలో పాల్గొన్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

➡ వీపనగండ్ల మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు కార్మిక జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, బాలగౌడ్‌, ఆశన్న, రాధాకృష్ణ, మురళి, తిరుపతయ్య, రాముడు, సుగుణబాయి, ఎల్లమ్మ, నిరంజనమ్మ, లచ్చమ్మ, రాధ, శ్యామల తదితరులు పాల్గొన్నారు. కల్వరాలలో నాగర్‌కర్నూల్‌ జిల్లా పర్యాటక శాఖ అధికారి నర్సింహ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

➡ అమరచింత పట్టణంలోని ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజన్న, కురుమన్న, ప్రేమరత్నం, ఆర్‌ఎన్‌ రమేష్‌, వెంకటేష్‌, జీఎస్‌ గోపి, భాస్కర్‌, ఎర్రన్న, శ్యాంసుందర్‌, కుతుబ్‌, వెంకటేష్‌, రవి, లింగన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. జోగులంబ గద్వాల నుంచి కర్నూల్‌కు వెళ్తున్న గుమ్మడి నర్సయ్య అమరచింతలో మాస్‌లైన్‌ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో మాస్‌లైన్‌ రాష్ట్ర నాయకుడు సూర్యం, రాజన్న, ప్రేమరత్నం,మస్లమని, కురుమన్న, జిలాని పాల్గొన్నారు.

➡ ఆత్మకూర్‌లో టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ, సీఐటీయూ, జన్కో కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు వేర్వేరుగా జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు మహమూద్‌, టీయూసీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్‌, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి విజయరాములు, సీఐటీయూ జిల్లా కోశాధికారి రాజు, ఎంపీటీసీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

➡ పెద్దమందడి మండల కేంద్రంలోని అంబేడ్కర్‌ చౌరస్తా వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండావిష్కరించారు. కార్యక్రమంలో గట్టమ్మ, లక్ష్మీదేవమ్మ, రుక్కమ్మ, ఖజాబీ, రేణుక, మరియమ్మ, సఫియా, నీరజ, బాలకిష్టమ్మ, గిరమ్మ, ఆంజనేయులు, రాజు, మైబు, రుక్మద్దీన్‌ తదితరులు ఉన్నారు.

➡ జిల్లా కేంద్రంలోని టీఎస్‌ యూటీఎఫ్‌ కార్యాలయంలో సీనియర్‌ నాయకుడు ఆర్‌.రామన్‌గౌడ్‌ యూటీఎఫ్‌ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్‌.రవిప్రసాద్‌గౌడ్‌, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య, వెంకటేష్‌, శ్రీనివాస్‌గౌడ్‌, చిరంజీవి, సూరయ్య తదితరులు ఉన్నారు.

➡ ఖిల్లాఘనపురం మండల కేంద్రంతో పాటు అప్పారెడ్డిపల్లి, మానాజీపేట తదితర గ్రామాల్లో సీఐటీయూ, టీయూసీఐ, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్‌ యునియన్‌ ఆధ్వర్యంలో కార్మికుల జెండాలు ఎగరవేసి, కార్మికుఉల స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమలంఓ శ్రీనివాసులు, మద్దిలేటి, లక్ష్మయ్య, నరేష్‌, కృష్ణయ్య, నర్సిరహారెడ్డి, పోషన్న, నాగయ్య, రామకృష్ణ, వెంకటేష్‌, లక్ష్మీనారాయణ, శేఖర్‌, రాములు, విజయలక్ష్మి, సాయిలమ్మ, బద్రు తదితరులు పాల్గొన్నారు.

➡ మదనాపురం మండల కేంద్రంతో పాటు అజ్జకొల్లులో సీఐటీయూ, కొత్తపల్లిలో ఐఎఫ్‌టీయూ, దుప్పలి, దంతనూర్‌ తదితర గ్రామాల్లో కార్మికులు మే డే వేడుకలు కార్మికులు నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్రాములు, రాజు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌ మార్కెట్‌ వద్ద..



ఖిల్లాఘనపురంలో..



తెల్లరాళ్లపల్లితండాలో..



మానాజీపేటలో..



మదనాపురంలో..



వీపనగండ్లలో..



అమరచింతలో మాస్‌లైన్‌ ఆధ్వర్యంలో..



పెద్దమందడి మండల కేంద్రంలో..

కూలీలకు ఐదెకరాల భూమి కేటాయించాలి

మల్దకల్‌: వ్యవసాయంపై ఆధారపడి జీవించే భూమిలేని రైతు కూలీలకు ప్రభుత్వం ఐదెకరాల భూమిని కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల సంఘం అధ్యక్షురాలు పద్మ డిమాండ్‌చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట రైతు కూలీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం రూ.5000 ఫింఛన్‌ అందజేయడంతో పాటు, భూమిలేని రైతులకు రైతుబీమా వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌ షాహిదా బేగంకు అందజేశారు. కార్యక్రమంలో నర్సింహులు, సునీత, పద్మమ్మ, నాయకులు గోవిందు, సుబ్బారావు, అమృత్‌, ప్రవీణ్‌, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యన స్తంభం తొలగించాలి

పెద్దకొత్తపల్లి: దేవనితిర్మలాపూర్‌లో వనపర్తికి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో విద్యుత్‌ స్తంభాలు ఉండడంతో ఆర్‌టీసీ బస్సులు, ఇతర వాహనాలు రావడానికి ఇబ్బందిగా ఉందని, విద్యుత్‌ అధికారులు తొలగించేందుకు ప్రత్యేక లైన్‌ ఏర్పాటు చేశారు. లైను తీగలు రాకపోవడంతో విద్యుత్‌ స్తంభాలు రోడ్డు మధ్యలో ఉండి వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. విద్యుత్‌ శాఖ అధికారులు స్పందించి రోడ్డు మధ్యనున్న స్తంభాలను తొలగించాలని గ్రామస్తులు శ్రీనివాసులు కోరారు.

మహిళ అదృశ్యం

వనపర్తి రూరల్‌: పట్టణంలోని భగీరథ కాలనీకి చెందిన మహిళ గత నెల 29 నుంచి కనిపించడం లేదని ఆమె భర్త ఎండీ ఖాజామైనోద్దీన్‌ గురువారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వనపర్తి పట్టణ ఎస్‌ఐ హరిప్రసాద్‌ తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని భగీరథ కాలనీకి చెందిన కనీజ్‌ ఫాతిమా కొన్ని రోజులుగా మానసిక వేదనకు గురై గత నెల 29న ఉదయం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. భర్త ఎండీ ఖాజామైయినుద్దీన్‌ ఫిర్యాదు మేరకు మిస్సింగ్‌ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

నిప్పంటుకొని రెండు పశువులు మృత్యువాత



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆత్మకూర్‌: ప్రమాదవశాత్తు పశువుల కొట్టానికి నిప్పంటుకుని రెండు పశువులు మృత్యువాత పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలు.. మండలంలోని మూలమళ్లకు చెందిన రైతు పెద్ద కర్రెన్న గ్రామ శివారులోని తన పశువుల కొట్టంలో రెండు ఎద్దులు, రెండు గేదెలు, ఒక దూడకు గురువారం 10 గంటల సమయంలో పశువులకు దాణ, నీళ్లు పెట్టి కొట్టంలో కట్టేసి ఇంటికి వచ్చాడు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పశువుల కొట్టానికి నిప్పంటుకుందని స్థానికులు సమాచారం ఇవ్వడంతో.. అక్కడికి చేరుకునే లోపే ఒక గేదె, ఎద్దు మంటల్లో చిక్కుకొని మరణించాయి. మిగితా పశువులు తాళ్లను తెంచుకుని ప్రమాదం నుంచి స్వల్పగాయాలతో బయటపడ్డాయి. పక్కపొలం రైతు తన పొలంలోని మొక్కజొన్న చొప్పను తగులబెట్టడంతోనే మంటలు పశువుల కొట్టం వరకు వ్యాపించి పశువులు మృతిచెందాయని రైతు కర్రెన్న కన్నీరుమున్నీరయ్యాడు. విషయం తెలుసుకున్న పశువైద్యాధికారులు ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన పశువులకు వైద్యం అందించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు విచారణ చేపడుతున్నారు. తనకు న్యాయం చేయాలని నష్టపరిహారం అందించాలని రైతు కోరుతున్నాడు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

అలంపూర్‌: ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. కర్నూల్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సీఎం సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు గురువారం అందజేశారు. అయిజ మండలం తొత్తినోనిదొడ్డి గ్రామానికి చెందిన కాశమ్మకు వైద్య చికిత్స నిమిత్తం రూ.6.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఎల్‌ఓసీని లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల పంపిణీ

అయిజ: మండల కేంద్రంలోని కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో అలంపూర్‌ మార్కెట్‌ యార్డ్‌ కమిటీ చైర్మన్‌ దొడ్డెప్ప లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని ఎక్లాస్‌పురం గ్రామానికి చెందిన బోయ సోమన్నకు రూ.60 వేలు, కుమ్మరి శాతికుమార్‌కు రూ.60 వేల విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకులు ఆంజనేయులు, బసవరాజు, మద్దిలేటి, దేవరాజు, మహేందర్‌, దేవేందర్‌, లక్ష్మన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఈదమ్మ ఉత్సవాలు



అలంపూర్‌: మండల పరిధిలోని క్యాతూర్‌ గ్రామంలో వెలిసిన ఈదమ్మ అమ్మవారి ఉత్సవాలు గురువారం ముగిశాయి. ఉత్సవాల చివరిరోజు గ్రామ స్థాయి వృషభాల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అంతర్రాష్ట్ర పురుషుల కబడ్డీ, వృషభాల బండలాగుడు, ట్రాక్టర్‌ ట్రాలీ రివర్స్‌ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి



హాకీ శిబిరాన్ని ప్రారంభిస్తున్న గోవర్ధన్‌సాగర్‌



మదనాపురం జెడ్పీహెచ్‌ఎస్‌ మైదానంలో..

ఆత్మకూర్‌: గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారి బాలరాజు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక జాతర మైదానంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్‌ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు.

కొత్తకోట రూరల్‌: పెద్దమందడి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పీఏసీఎస్‌ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్‌ 6 వరకు కొనసాగే ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యులు వెంకటస్వామి, మాజీ సర్పంచ్‌ వెంకటస్వామి, ప్రధానోపాధ్యాయుడు శాంతన్న, రవి, నరేష్‌, రాఘవేందర్‌, స్వామి, బుచ్చన్న, హాకీ శిక్షకులు మన్యంయాదవ్‌ తదితరులు ఉన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఆవరణలో గురువారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా వాలీబాల్‌ శిక్షణను మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ పల్లెపాగ ప్రశాంత్‌ ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మద్దిలేటి, నాయకులు వెంకటనారాయణ, కృష్ణ, రామకృష్ణ, రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్‌: మండలంలోని మాందాపూర్‌ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ గోవర్ధన్‌సాగర్‌ హాకీ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆనంద్‌, వ్యాయామ ఉపాధ్యాయులు గోవింద్‌, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమ్మర్‌ కోచింగ్‌ క్యాంపును కోచ్‌ దేవేందర్‌, ఆగారం ప్రకాష్‌, తోక బుచ్చిబాబుగౌడు, డాక్టర్‌ వెంకటేష్‌ ప్రారంభించారు. కార్యక్రమంలో రామకృష్ణ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం పీడీ సురేందర్‌రెడ్డి, సుధీర్‌కుమార్‌ వేసవి శిబిరాన్ని ప్రారంభించారు.

విద్యార్థులకు ఘన సన్మానం

పాన్‌గల్‌: పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు, వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల హెచ్‌ఎంలకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఘనంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ.. హెచ్‌ఎంల సారథ్యం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వలనే ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. మండల టాపర్లుగా చింతకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని తస్లీమ్‌, పాన్‌గల్‌ కేజీబీవీ మౌనిక, పాన్‌గల్‌ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లవి మంచి మార్కులు సాధించారన్నారు. పాన్‌గల్‌ బాలికల, బుసిరెడ్డిపల్లి, కదిరెపాడు ఉన్నత పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు బౌద్ధారెడ్డి, జీహెచ్‌ఎంలు విజయలక్ష్మి, సేక్యానాయక్‌, నాగయ్యగౌడ్‌, ఖాదర్‌పాష, సాజీదాబేగం, నర్సింహ, శ్రీరాములు, వెంకటేష్‌యాదవ్‌, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ యూనిఫాంలు



ఆత్మకూర్‌: విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికే విద్యార్థులందరికీ యూనిఫాంలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మండల విద్యాధికారి కొండాపురం బాలరాజు తెలిపారు. గురువారం స్థానిక ఎంఈఓ కార్యాలయానికి యూనిఫాంల బట్టలు చేరుకున్నాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు సంబంధించి ఒక జత బట్టలు వచ్చాయని, మహిళా సంఘాల ద్వారా కుట్టించి జూన్‌ 12 లోపు విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇంకో జత బట్టలను ఆగస్టు 15లోపు అందిస్తామన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని పద్మశాలి కల్యాణ మండపంలో గురువారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఖిల్లాఘనపురం బాలుర ఉన్నత పాఠశాలలో 1984–85 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన నాటి విద్యార్థులు గురువారం సమావేశమై.. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమానికి గురువులు విశ్వనాథం, రాంగోపాల్‌రెడ్డి, జగదీశ్వర్‌, కొండారెడ్డి, సుశీలమ్మ, శేఖర్‌, కుమారస్వామి, నాటి అటెండర్‌ పుల్లయ్య, పూర్వ విద్యార్థులు గాండ్ల శ్రీదర్‌, శేషయ్య, వెంకట్రాములు, కష్టారెడ్డి, సురేందర్‌, భాగ్యమ్మ, గీతారాణి, సువర్ణ తదితర 72 మంది హాజరయ్యారు.

టీకాలు తప్పనిసరిగా వేయించాలి



శాంతినగర్‌: పశువులకు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని డాక్టర్‌ స్వరూపరాణి సూచించారు. వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామంలో శాంతినగర్‌ పశు వైద్యశాల ఆధ్వర్యంలో పశువులకు గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ.. వ్యాధి వచ్చాక నయం చేయడం కంటే రాకముందే ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు నివారణ ముందస్తు టీకాలను పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది వరప్రసాద్‌, బుచ్చమ్మ, లతీఫ్‌, వెంకటమ్మ పాల్గొన్నారు.